RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 77 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 9 సోమవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## స్పిన్నింగ్ మిల్ గోడ పక్కన గుర్తు తెలియని మృతదేహం



మేడ్చల్ జూన్ 8 (నగర నిజం) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ ఇండస్ట్రీస్ లో గల శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ దగ్గర్లో గుర్తు తెలియని శవం ఉందంటూ జూన్ 5వ తేదీ రాత్రి 8:00 గంటల సమయంలో డయల్ 100 ద్వారా మేడ్చల్ పోలీసులకు సమాచారం వచ్చినట్లు ఎస్సై అశోక్ తెలిపారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చూడగాగోడ పక్కన సుమారు 55సం, నుండి 62 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి మరణించి ఉన్నట్లు గుర్తించారు. ఆయన బూడిద రంగు చొక్కా, స్కై బ్లూ షార్ట్ ధరించి దుమ్ముతో తడిసిపోయారు. ఆ వ్యక్తి ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యల వల్ల చనిపోయి ఉండవచ్చునని మేడ్చల్ ఎస్ఐ అశోక్ తెలిపారు. ఇప్పటివరకు మృదేహానికి సంబంధించిన వివరాలు ఏవీ తెలియలేదు. ప్రస్తుతం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

## తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలి

- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- ఘనంగా ఆదిభట్లలో యూని కిడ్స్ ప్రీ స్కూల్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 8 ( నగరనిజం) : చిన్నపిల్లలకు అతి తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలని ఆదిభట్ల మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు స్కూల్ యాజమాన్యం కృషి చేయాలన్నారు. ఆదివారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని టీసీఎస్ ప్రాంతంలో సరస్వతి – యుగేందర్ లు నూతనంగా నెలకొల్పిన యూని కిడ్స్ ప్రీ స్కూల్ ను మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలన్నారు. విద్య వ్యాపారం కాకుండా చూడాలన్నారు. మానవతా దృక్పథంతో విద్యార్థులకు సేవలను అందించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. చిన్నపిల్లల చక్కటి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్యార్థులను పాఠశాల దశ నుండే సక్రమమైన దారిలో పెట్టలన్నారు. దాంతో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల మన్ననలు పొందాలన్నారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తును అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పేరుకు చిన్నదే అయినా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందన్నారు. ఏరో స్పేస్, టాటా కంపెనీ, ఔటర్ రింగ్ రోడ్డు, టీసీఎస్ లాంటి సంస్థలకు నెలవుగా ఉందన్నారు. బహుళజాతి కంపెనీలు ఉన్న చోట స్కూల్స్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో విద్యను అందించాలని కోరారు. కాలానికి అనుగుణంగా పిల్లల భవిష్యత్తును చక్కదిద్దాలని సూచించారు. అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం స్కూల్ నిర్వహకులు మర్రి నిరంజన్ రెడ్డిని, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహ రాజు, కిరణ్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మర్రి నవీన్ రెడ్డి, స్కూల్ నిర్వహకులు సరస్వతి – యుగేంధర్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## లేమూరులో కెఎల్ఆర్‌కు ఘన స్వాగతం

- ఫించన్లు,సన్నబియ్యం వస్తున్నాయా అవ్వలు అంటూ ఆప్యాయంగా పలకరింపు
- పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి కెఎల్ఆర్
- మహేశ్వరం నియోజకవర్గంపై చల్లని చూపు ఉండాలి కెఎల్ఆర్







కందుకూరు,జూన్ 8(నగర నిజం): మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి లేమూరులో కాంగ్రెస్ నాయకులు,ప్రజలు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ ఫించన్లు,సన్నబియ్యం వస్తున్నాయా అవ్వలు అంటూ ఆప్యాయంగా పలకరించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలని ఆయన కోరారు.ఆదివారం లేమూరు గ్రామంలో శ్రీపోచమ్మ అమ్మవారి విగ్రహా పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,ఆరోగ్య తెలంగాణ,అవినీతి అంతం,యువతకు ఉద్యోగ,ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు అందించాలని ఆయన వేడుకున్నారు.లేమూరులో శ్రీపోచమ్మ అమ్మవారి విగ్రహా పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ,గ్రామస్థులంతా కలిసి గుడి నిర్మాణంతోపాటు అమ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు.ప్రతి బిడ్డపై శక్తిరూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ,ఉపాధి దొరికేలా చూడాలని కెఎల్ఆర్ వేడుకున్నారు.కల్యాణం,బోనాలను గ్రామస్థులంతా కలిసి ఓపండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం,సిఎం రేవంత్ రెడ్డిపై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కెఎల్ఆర్ కోరుకున్నారు.ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో డిల్లి శ్రీధర్, మూల హనుమంత్ రెడ్డి,రాణా ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి డా. వాకిటి శ్రీహరికి నరసింహరాజు సన్మానం



**హైదరాబాద్ జూన్ 8 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ ప్రభుత్వా కొత్త మంత్రిగా నియమితులైన మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ని ఆదివారం రాజ్ భవన్ లో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కె. నరసింహరాజు గౌరవంగా కలుసుకుని సత్కరించారు.**


## 'యువత స్వయం కృషితో ఎదగాలి'

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్
- ఘనంగా శ్రీ కృష్ణ ఆరుట్ల ఇరానీ కేఫ్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 8 ( నగరనిజం ) : యువత స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు. ఆదివారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బైకని మహేందర్ యాదవ్, బైకని మహిపాల్ యాదవ్ లు స్వయం ఉపాధి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ ఆరుట్ల ఇరానీ కేఫ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల రమేష్ మాట్లాడుతూ... యువత స్వయం కృషితో ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం కృషితో ఎదిగి తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. యువత స్వశక్తితో ఎదిగి నలుగురికి ఉపాధిని చూపాలన్నారు. యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన టీ, కాఫీ ని అందించాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో శ్రీ కృష్ణ టీ స్టాల్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రాంతంలో మంచి సేవలందించే స్థలంగా టీ స్టాల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యోగాల కోసం సమయాన్ని వృధాగా చేసుకోవద్దన్నారు.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని కోరారు. అనంతరం టీ స్టాల్ నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఇరానీ కేఫ్ నిర్వహకులు బైకని మహేందర్, మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...వినియోగదారుకు నాణ్యమైన టీ, కాఫీ స్వచ్ఛమైన వాతావరణంలో మంచి సేవలందించేందుకు తాము కట్టుబడి ఉంటామన్నారు. తమ ఉత్పత్తులు వినియోగదారులకు తృప్తి పరిచేలా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహకులు చీరాల రమేష్, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘుపతి, అరుట్ల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎంపీ జానీపాషా, ఐలయ్య, లాలగారి జంగయ్య, చిందం జంగయ్య, కృష్ణ, మధుసూధన్ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, శ్రీశైలం, శ్యామ్, సైదులు, పవన్, వెంకటేష్, బీజేపీ నాయకులు పండాల జంగయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు - గులాబీ నేత రాచమల్ల సురేష్







రాజేంద్రనగర్, జూన్ 8(నగరనిజం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం ఆఖస్మిక మరణం పట్ల ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల సురేష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నిరంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించిన గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత ఎన్టీ రామారావు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చిన మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీలో చురుకైన నేతగా ఎదిగారని రాచమల్ల సురేష్ గుర్తు చేశారు. ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్నఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన రాచమల్ల సురేష్... ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## హిమాయత్నగర్ టీటీడీ ఆలయంలో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



హైదరాబాద్, జూన్ 8:(నగరనిజం న్యూస్ ) కలియుగ దైవం వేంకటేశ్వరుడి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.వల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణహుతి, చక్రస్నానం వైభవంగా జరిగింది.తొలగించడానికి పరిపూర్ణుడైన పరమాత్ముడిని ప్రార్థించి భక్తులందరిపై ఆశీస్సులు ఇవ్వాలని ఈ సందర్భంగా భక్తులు కోరుకున్నారు. ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.హిమాయ త్నగర్లోని లిబర్టీ వద్ద గల తిరుమల తిరుపతీ దేవస్థానం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్లకుపుష్కరిణిలో స్నానం చేయించి మంత్రోచ్చరణలు, భజనతో పాటు ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ముగింపు జరిగింది.



# స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్‌గా' గంగిడి రాంరెడ్డి ' ఎన్నిక

- కాలనీ ఎన్నికల్లో 21 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన గంగిడి రాంరెడ్డి
- స్నేహపురి కాలనీ అభివృద్ధికి శక్తి,వంచన లేకుండా నిరంతరం కృషి
- సహకరించిన ఎమ్మెల్యే, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- స్నేహపురి కాలనీ అభివృద్ధికి,సంక్షేమానికి నిరంతరం పాటుపడతా..
- స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి
- కాలనీ వాసుల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం






ఇబ్రహీంపట్నం, జూన్ 8 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం, జూన్ 8 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ లోని స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై గెలుపొందాడు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లు ఉండగా అందులో గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గంగిడి రాంరెడ్డి విజయం సాధించడం పట్ల కాలనీ వాసులు ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెల్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహాకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి, కార్యానిర్వాహక సభ్యులుగా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, పి.సురేంద్ర, ఎం.రామకృష్ణా రెడ్డి, యు.శ్రీనివాస్, బి.మురళీ మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ భాషా, పి.కల్పన శ్రీనివాస్ రెడ్డి, డి.అన్నపూర్ణ అంబయ్య, కె.సుచరిత గోవర్ధన్ రెడ్డి, తదితరులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. త్వరలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో ఓపెన్ జిమ్ము, చిల్డ్రన్ పార్క్, ఐ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కాలనీ వాసులంతా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో కాలనీని మరింతగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కాలనీని మరింతగా విస్తరించేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులను కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వీసాలతో అమాయకులకు మస్కా

- శంషాబాద్ విమానాశ్రయంలో నిందితుడు సత్యనారాయణ ఆట కట్టించిన పోలీసులు
- పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మహిళలను మస్కట్ కు పంపిస్తూ దొరికిపోయిన నిందితుడు
- మీడియాకు వివరాలు వెల్లడించిన శంషాబాద్ విమానాశ్రయం సీఐ బాలరాజు







రాజేంద్రనగర్, జూన్ 8(నగరనిజం ప్రతినిధి):జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే అమాయకులను లక్ష్యంగా చేసుకొని తప్పుడు వీసాలతో వారిని బురిడీ కొట్టిస్తున్న నిందితుడి ఆట కట్టించారు శంషాబాద్ విమానాశ్రయం పోలీసులు. ఈ మేరకు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీసా ఏజెంట్ ఆకుమర్తి సత్యనారాయణ ను అరెస్టు చేసిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు.... నిందితుడిని కటకటాల్లోకి పంపారు. శంషాబాద్ విమానాశ్రయం ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా పెంటపాడు గ్రామానికి చెందిన లంకపల్లి మేరీ (33) అనే మహిళ నాలుగు నెలల క్రితం గల్ఫ్ లో ఉద్యోగం కోసం అదే ప్రాంతానికి చెందిన వీసా ఏజెంట్ ఆకుమర్తి సత్యనారాయణ ను సంప్రదించింది. తన పాస్ పోర్ట్ ఎక్స్పైర్ అయిందని తెలిపిన ఆమె.... ఎలాగైనా సరే తలకు దుబాయ్ లో ఉద్యోగం ఇప్పించాలని సత్యనారాయణ ను వేడుకుంది. ఎందుకు ఓకే చెప్పిన ఏజెంట్ సత్యనారాయణ... వర్క్ వీసా, పిఓఈ సర్టిఫికెట్ పాటు మెడికల్ క్లియరెన్స్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. అదేవిధంగా పాస్పోర్ట్ కూడా ఇప్పిస్తానని చెప్పాడు. దీంతో ఎలాగైనా సరే ఇక దుబాయ్ కి వెళ్లాలని మేరీ నిర్ణయించుకుంది. ఈ మేరకు జూన్ 4వ తేదీన తన కుమారుడితో కలిసి విశాఖపట్నం లోని తణుకు రైల్వే స్టేషన్ కు వెళ్లగా అక్కడ ఏజెంట్ సత్యనారాయణ తో పాటు కొండాలమ్మ అనే కలిశారని సిఐ బాలరాజు వెల్లడించారు. అందరూ కలిసి ఐదవ తేదీన హైదరాబాద్ కు చేరుకున్నారని, ఆ తర్వాత ఇద్దరు మహిళలను శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని ఒక హోటల్లో దింపినట్లు చెప్పారు. మరుసటి రోజు మేరీతో పాటు కొండాలమ్మకు పాస్పోర్టులు, విమాన టికెట్లతో పాటు మస్కట్ విజిట్ వీసాలు ఇచ్చి మస్కట్ కు సందర్శన కోసం వెళ్తున్నట్లు ఇమిగ్రేషన్ అధికారులకు చెప్పాలని ఉచిత సలహా ఇచ్చాడు సత్యనారాయణ. అయితే వాస్తవానికి ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాలంటే తప్పనిసరిగా ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (పిఓఈ) సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. అయితే ఏజెంట్ సత్యనారాయణ మాటలు నమ్మి విజిట్ వీసాలతో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మేరీ, కొండలమ్మ ఇమిగ్రేషన్ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. తాము ఉపాధి కోసం గల్ఫ్ కు వెళ్తున్నట్లు కుండబద్దలు కొట్టడంతో ఏజెంట్ల మోసాల గుట్టు రట్టయింది. దీంతో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్న ఇమిగ్రేషన్ అధికారులు వారిని శంషాబాద్ విమానాశ్రయం పోలీసులకు అప్పగించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరపడంతో ఉమెన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టయినట్లు సీఐ బాలరాజు వెల్లడించారు. ఏజెంట్ సత్యనారాయణ తో పాటు మస్కట్ ఉండే మరో ఏజెంట్ సుందరం ఒక జట్టుగా ఏర్పడి అమాయకులైన మహిళలను గల్ఫ్ లో ఉద్యోగాల పేరుతో బురిడీ కొట్టిస్తున్నట్లు తేలిందని చెప్పారు. పిఓఈ సర్టిఫికెట్ లేకుండానే వర్క్ వీసా పేరుతో అమాయకులను నమ్మించి వారికి విజిట్ వీసాలు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సత్యనారాయణ హైదరాబాద్ నుండి బాధితులకు విజిట్ వీసాలు అంటగట్టి గల్ఫ్ కు పంపిస్తే అక్కడ మరో ఏజెంట్ సుందరం వీరిని రిసీవ్ చేసుకుని అక్రమ పద్ధతుల్లో వారిని దుబాయ్ షేక్ ల ఇళ్లల్లో పనిలో చేర్పించి జారుకుంటున్నట్లు సీఐ బాలరాజు వివరించారు. ఇందుకోసం నిందితులు బాధితుల నుండి లక్షన్నర చొప్పున వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మేరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు సత్యనారాయణ ను శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేసినట్లు సీఐ బాలరాజు ప్రకటించారు. నిందితుడి వద్ద నుండి రోల్డ్ గోల్డ్ ఆభరణాల తో పాటు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్లు సీఐ బాలరాజు తెలిపారు.

# హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ కిసాన్ మేళకు బయలుదేరిన కార్యక్రమం

- గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్, 8,(నగర నిజం): హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కిసాన్ మేళ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వెళ్లడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన వంగడాలు,వ్యవసాయంలో ఆధునికత మరియు వ్యవసాయ అనుబంధ శాఖల సంబంధించిన శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, డాకి రెడ్డి బుచ్చిరెడ్డి ,రాజలింగం గౌడ్ ,శాంతం స్వామి, జాలిగామ గ్రామాధ్యక్షులు నాయకం శ్రీనివాస్ ,గజ్వేల్ క్లస్టర్ అగ్రికల్చర్ అధికారి ఏఈఓ సౌజన్య, గారు రైతులు తీగుళ్ల వెంకటరెడ్డి, గంగిశెట్టి సత్తయ్య ,తదితరులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,8,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు.లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ సభ్యులకు సూచించి,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్, మాజీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, లయన్ పరమేశ్వర చారి,లయన్ సంజయ్ గుప్తా,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ,డాక్టర్ కుమార స్వామి, టీచర్ సంతోష్, లాయర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# బాక్స్ క్రికెట్,క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

- క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కలిగిస్తాయి - మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,8,(నగరనిజం): సంగాపూర్ రోడ్డులో ఐఓసీ గ్రౌండ్ పక్కన గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ అండ్ కోచింగ్ సెంటర్ ను ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం కలిగిస్తాయని, గజ్వేల్ లో చక్కటి బాక్స్ క్రికెట్ మినీ స్టేడియం ప్రారంభించిన నిర్వాహకులను అభినందించారు, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ హిట్టర్ జోన్ నిర్వహకులైన నవీన్, వినయ్, ఏం ఎస్ యాదవ్, సాయి ప్రకాష్, లను అభినందించి గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు చక్కటి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, వంటేరు కొండల్ రెడ్డి,నాగరాజు నేత, జంగం రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఇక్బాల్,సురేష్, అజ్గర్, సబ్బని నరేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల సంకల్ప సభ సమావేశం

- కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో



కుకునూరుపల్లి మండలం, జూన్ ,8,(నగర నిజం): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజు ఆదేశాల మేరకు కుకునూర్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు గౌరవం కృష్ణ మరియు మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి మాట్లాడుతూ11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలు, ఆర్టికల్ 370,కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం, కరోనా వంటి క్లిష్ట సందర్భాలలో సైతం మోదీ నాయకత్వం గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అనీ దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు.మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రి కి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు.అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు ఇదే విదంగా రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో కుకునూర్పల్లి మండలం లో బిజెపి పార్టీ అద్భుతమైన విజయాలు సాధిస్తుంది అని కార్యకర్తలు, నాయకులు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధం గా ఉండాలి అని ప్రజా సమస్యలపై ఎప్పుడు కొట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సదానంద్ గౌడ్, బోనాల రాజు, దాసరి స్వామి, రెడ్డమైన నాగరాజు, గట్టు అనిల్,ఏలేశ్వరం నాగరాజు, ఈసాల నవీన్,మరియు మండల ముఖ్య నాయకులు దొంతి సత్తయ్య, రెడ్డమైన శ్రీనివాస్, సంతోష్, రాజ్ కుమార్, ఉమాకాంత్, క్రాంతి, చింతల రమేష్, కనకయ్య, చందు, లస్కర్ కిరణ్. ప్రేమ్ కుమార్ రెడ్డి, సూర్య రమేష్ , రెడ్డమైన హరి మరియు గ్రామ బిజెపి కార్యకర్తలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, అక్బర్‌పేట భూంపల్లి డైరెక్టర్లను సన్మానించిన కార్యక్రమం

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్




దుబ్బాక నియోజకవర్గం, జూన్, 8,(నగరనిజం):దుబ్బాకలోని మార్కెట్ యార్డ్ నందు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ గాంధారి నరేందర్ రెడ్డి మరియు పాలకవర్గం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం చేసినారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ గాంధారి నరేందర్ రెడ్డి,అక్బర్ పేట భూంపల్లి డైరెక్టర్లు గాజుల రమేష్, షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల స్వప్న, బండారి సత్యనారాయణ గార్లను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా వెల్లి డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, పుదోజి ప్రభాకర్ చారి, టిపిసిసి జిల్లా మీడియా కన్వీనర్ షేర్ పల్లి తరుణ్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూతురి చందు, దేవర మైపాల్ యాదవ్, మిద్దె ఎల్లం గౌడ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, బాలరాజు, అభిద్ తదితరులు పాల్గొన్నారు.


# సృజనాత్మకతను జోడించి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాలి -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- అత్తాపూర్ లోని నలంద నగర్ రోడ్ నెంబర్ 13 లో కిడ్జీ ప్లే స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్, ప్రిన్సిపల్ శిరీష





రాజేంద్రనగర్, జూన్ 8(నగరనిజం ప్రతినిధి):విద్యార్థులకు బాల్య దశలోనే సృజనాత్మకతను జోడించి విద్యాబుద్ధులు నేర్పాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ పరిధిలోని నలంద నగర్ రోడ్ నెంబర్ 13 లో నూతనంగా నెలకొల్పిన కిడ్జీ ప్లే స్కూల్ ను ఆదివారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ తోపాటు స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి స్కూల్ ను ప్రారంభించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పసితనంలోనే విద్యార్థులకు అక్షరజ్ఞానం నేర్పడానికి కృషి చేస్తున్న కిడ్జీ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. బాల్య దశలోనే విద్యార్థులకు సృజనాత్మకతను జోడించి విద్యాబుద్ధులతో వారిని తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పసి పిల్లల పట్ల కఠినంగా వ్యవహరించకుండా వారిలో అక్షరజ్ఞానం పెంపొందించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.




- **విద్యార్థులను తీర్చిదిద్దుతాం - స్కూల్ డైరెక్టర్ కిషోర్**

అత్తాపూర్ నలంద నగర్ లో నెలకొల్పిన కిడ్జీ ప్లే స్కూల్ విద్యార్థులకు విజ్ఞాన కేంద్రంగా కొనసాగుతుందని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ తెలిపారు. రెండేళ్ల నుండి ఆరేళ్ల మధ్యన ఉండే పసిపిల్లలకు ఈ ప్లే స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అత్తాపూర్ తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిసర ప్రాంత ప్రజలు తమ చిన్నారులను కిడ్జి ప్లే స్కూల్ లో చేర్పించడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిషోర్ సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కిడ్జి ప్లే స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ తో పాటు స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష చాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పలుకు చెరువు మహేష్, ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మిద్దెల భుజంగరెడ్డి(ఈటీవీ), నరసింహ(ఏబీఎన్) తదితరులు పాల్గొన్నారు.


# బిసి సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం



- **వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్**

జూన్ 8,(నగరనిజం ప్రతినిధి)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం రోజు హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి,దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్ వాకిటి శ్రీహరికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర మంత్రిగా వాకిటి శ్రీహరి కి అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


# చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



- **హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో బాబును కలుసుకున్న ప్రకాష్ గౌడ్**


**రాజేంద్రనగర్, జూన్ 8(నగరనిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం నాడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నాయుడు నివాసంలో బాబును కలుసుకున్న ప్రకాష్ గౌడ్... ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా మాట్లాడారు. ప్రకాష్ గౌడ్ యోగక్షేమాల గూర్చి బాబు ఆరా తీశారు.**

## కూసుమంచి మండలంలో పర్యటించి పలువురిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్





**ఖమ్మం: జూన్ 8, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలానికి చెందిన రేళ్ల వెంకటరెడ్డి కుమారుడు వివాహానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించారు. లోక్యతండా మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ కుమార్తె వివాహానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించారు. కూసుమంచి లో కొక్కిరేని రామస్వామి కుమారుడు వివాహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఉపేందర్ కుమార్తె కుమారుడి ఓనిల .పంచెకట్టు వేడుకకు వెళ్లి చిన్నారులను ఆశీర్వదించారు,**



## మాదిగలకు మంత్రి పదవి ఇచ్చే మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాకాంక్షలు (దళిత నాయకుడు) కొమ్ము ప్రసాద్.



ఖమ్మం: జూన్ 8, ( నగర నిజం బ్యూరో ):ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక అభివృద్ధికి అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిగా వర్గ విస్తరణలో ఆయా వర్గాలను మొదటి ప్రాంత ఇచ్చినందుకు ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగ జాతి పక్షాన హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ అన్న మంత్రి పదవి రావడం మాదిగ జాతికి చాలా గర్వంగా ఉందని మా జాతి పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి మాదిగల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని దళిత నాయకులకు ప్రసాద్ మాట్లాడడం జరిగింది . దీనిలో భాగంగా ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు బస్టాండ్ సెంటర్లో కేక్ కటింగ్ చేసుకోని సంతోషం వ్యక్తం చేయాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జాతి పెద్దలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయోత్సవం జరుపుకోవాలని కోరడం జరిగింది.

# గౌడ కమ్యూనిటి హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



- **జెర్రిపోతుల అంజనీ.**
- **రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి.**

ఖమ్మం: జూన్ 8, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం సబ్ స్టేషన్ ఎదురుగా రేపు సాయంత్రం 3 గంటలకు గౌడ కమ్యూనిటి హాల్ శంకుస్థాపన కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ విచ్చేయుచున్నారు. కావున ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కోరారు.

## కూసుమంచి మండలంలో వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ. ఉపేందర్ రెడ్డి





ఖమ్మం: జూన్ 8, ( నగర నిజం ప్రతినిధి ): పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం బికారి తండా గ్రామం తేజావత్ వెంకన్న- భద్రమ్మ కుమారుడు శ్రీకాంత్- శ్రీలత తేజావత్ వీరు - బుజ్జి భద్రాజి - మౌనికల, తేజవత్ శోభన్ బాబు - మంగమ్మ కుమార్తె వెన్నెల-రాజశేఖర్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపారు పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు


## మాదిగల ముద్దుబిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ,



ఖమ్మం: జూన్ 8, ( నగర నిజం బ్యూరో ):ధర్మపురి శాసనసభ్యులుగా గెలిసి క్యాబినెట్ విస్తరణలో మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన మన మాదిగల ముద్దుబిడ్డ గౌరవ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్న తెలంగాణ మాదిగ జాతి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాడాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు




# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోళ్ళ రాధాకృష్ణమూర్తి



ఖమ్మం: జూన్ 8, ( నగరనిజం బ్యూరో):ఆదివారం నాడు కల్లూరు లో జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ చేత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు . సుమారు 3000 నుండి 4000 మంది జిల్లా ఆర్యవైశ్యులు హాజరయ్యారు . ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్యులందరు కూడా నా మీద నమ్మకంతో ప్రేమతో ఏకగ్రీవంగా ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టారని వారందరికీ సభ సాక్షిగా కృతజ్ఞతలు తెలియజేశారు . అని అలాగే జిల్లాలోని ఆర్యవైశ్యులు రాజకీయంగా గాని సామాజికంగా గాని జిల్లాలో ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని వారందరికీ నా చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఇప్పటివరకు ఎంత ప్రేమాభిమానాలు అందించారో ఇక ముందు కూడా అదే అభిమానాలు ప్రేమ నాయందు అలాగే ఉంచాలని కోరారు . ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పసుమర్తి చంద్రరావు ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా శక్తి కొలది జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడికి చేదోడు వాదోడుగా ఉండి జిల్లా అభివృద్ధిలో తన వంతు బాధ్యతను అందించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ లో మన జిల్లా ను ముందంజ లో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు . అలాగే నా మీద ఎంతో అభిమానంతో మా వెన్నంటి ఉన్న ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు .వీరితో పాటు ఇంకా ఈ పాలకవర్గంలో కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాల్వాయి వెంకటేశ్వరరావు , ప్రచార కార్యదర్శిగా కొప్పురపు బలరాం , వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ , డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులుగా నూకల వాసు , వీరవెల్లి రాజేష్ , ముఖ్య సమన్వయ కర్తగా చారుగుండ్ల వెంకట లక్ష్మి - నరసింహారావు , సహాయ కార్యదర్శులుగా పాల్వాయి సీతారామారావు , వనమా సత్యప్రసాద , మెంబర్ షిప్ ఛైర్మన్ గా పసుమర్తి గోపాలరావు , అధికార ప్రతినిధిగా చలువాది నగేష్ కుమార్ , పళ్ళబోతు ప్రసాదరావు , యువజన విభాగం అధ్యక్షులుగా కొదుమూరు ఉమేష్ గుప్త , మహిళా విభాగం అధ్యక్షురాలుగా దోసపాటి సంధ్యారాణి , రాజకీయ విభాగం కమిటీ చైర్మన్గా రంగా హనుమంతరావు , సాంస్కృతిక విభాగం కమిటీ చైర్మన్గా నంబూరు సత్యనారాయణ , లీగల్ కమిటీ చైర్మన్గా కొత్త వెంకటేశ్వరరావు , విద్యా విభాగం కమిటీ చైర్మన్గా రాయల నాగేశ్వరరావు , వాణిజ్య విభాగం కమిటీ చైర్మన్గా గుండు ఉమామహేశ్వరరావు , చిరు వ్యాపార సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి రవి కుమార్ , వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా పబ్బతి ప్రదీప్ కుమార్ , క్రీడ విభాగం కమిటీ అధ్యక్షుడి గా కోన మణికంఠ , హెల్త్ అండ్ వెల్ఫేర్ విభాగం కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి లక్ష్మణరావు , మీడియా విభాగం కమిటీ అధ్యక్షులుగా కొత్తూరు రమేష్ మరియు కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు .

# మృగశిర కార్తి సందర్భంగా సాయి గీత ఆశ్రమంలో ఉచిత ఆస్తమా మందు పంపిణీ



మేడ్చల్ జూన్ 8 (నగర నిజం): మేడ్చల్ జూన్ 8వ తేదీన మృగశిర కార్తి సందర్భంగా సాయి గీత ఆశ్రమం ఉచిత ఆస్తమా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా ప్రజలు హాజరై ఉచిత ఆస్తమా మందును పొందినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి, ఖమ్మం, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ లాంటి అనేక ప్రాంతాల నుండి ప్రజలు ఈ క్యాంపులో పాల్గొన్నట్లు తెలిపారు. సాయి గీత ఆశ్రమం భవిష్యత్తులో కూడా ఇంకా ఎక్కువ ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించనున్నట్లు ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు.

# సంగాయి పల్లి గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ





రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 8 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు )కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద , విగ్రహవిష్కరణ చేసిన ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి , ద్యాప అనం త్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు, అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగిస్తూ యువత స్వామి వివేకానంద భారతదేశంలోని యువతకు రోల్ మోడల్, భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తించుకునే స్థాయిలో మాట్లాడి మెప్పించారు , యువత వివేకానంద చూపించిన మార్గంలో నడవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమన్ గల్ మాజీ జడ్పిటిసి కండే హరిప్రసాద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలలో స్వయం ఉపాధితో ఎదగాలి

- ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 8 కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం లో వట్టెల మల్లేష్ యాదవ్ కొత్తగా పెట్టిన తేజ ఫుడ్ కోర్ట్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పి కో ఆప్షన్ ముజీబుర్ రహమాన్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ తో కలిసి ప్రారంభించి తదనంతరం స్థానిక నాయకులు మల్లేష్ యాదవ్ కు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. రిపోర్టర్లు సి. హెచ్. విష్ణువర్ధన్ యాదవ్, వి బాలరాజు యాదవ్, భయ్యా తిరుపతయ్య , గడ్డం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి
- వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు.
- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం
- త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 8 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీఆదివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలననందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలను సమకూర్చడంల,రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారుచాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా మండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కుమ్మరిగూడ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్




షాద్నగర్ ప్రతినిధి జూన్ 8 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడెంలో కౌన్సిలర్ పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు నిర్వహించి వారికి. గెలుపొందిన క్రికెట్ విన్నర్ టీం కుమారి గూడెం చాలెంజర్స్, రన్నర్ టీం కుమ్మరిగూడెం కోల్కత్తా నైట్ రైడర్స్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యతో పాటు క్రీడలకు సైతం సమయం కేటాయించాలని లేనట్లయితే విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతతను చేకూర్చడం క్రీడలతోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కుమ్మరి వెంకటేష్,చిటికెల వెంకటేష్, బండారి భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు బి సి ముదిరాజ్ ముద్దుబిడ్డ నూతనంగా మంత్రి పదవి చేపట్టిన వాకింటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన

- కాంగ్రెస్ పార్టీ నాయకులు, జీ కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్- కోన రాజశేఖర్




మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం జూన్ 8 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులుగా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించిన మక్తల్ శాసన సభ్యులు పాలమూరు బి సి ముద్దుబిడ్డ మా ప్రియతమ నేత.వాకిటి శ్రీహరి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేదరి సంఘం , జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్

# కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి,హాజరైన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మె సత్యనారాయణ







షాద్నగర్ ప్రతినిధి జూన్ 8 నగర నిజం కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన్న దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ మరియు రెడ్డి సేవాసమితి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మె సత్యనారాయణ హాజరై పూజకార్యక్రమాల లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, మాజీ ఎంపిటిసి బాల్వంత్ రెడ్డి.ఉపసర్పంచ్ శ్రీరాములు యాదవ్,జంగయ్య యాదవ్, రమేష్ యాదవ్, మహేష్ యాదవ్ శ్రీను యాదవ్, గోపాల్ నాయక్ ఇంద్రసెనా రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఎన్నెం రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,శివ చారి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భవానీ మాత దేవాలయ ప్రారంభ మహోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్
- హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులు
- దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం




షాద్నగర్ ప్రతినిధి జూన్ 8 నగర నిజం షాద్ నగర్ మున్సిపాలిటీ జానంపేటలో శ్రీ భవాని మాత దేవాలయ ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రారంభోత్సవాన్ని వైభవంగా ప్రారంభించి, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళి కృష్ణ యాదవ్ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని, కాలనీలలో అత్యంత వైభవంగా దేవాలయ ప్రారంభోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని, నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానిక మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా, కాలనీవాసులు అంజయ్య యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, బచ్చలి నరసింహా, కానుగు అనంతయ్య, చింటూ, పిల్లి శేఖర్, నందిగామ శ్రీనివాస్, చెట్ల జంగయ్య, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), కొత్తూరు శివ చారి, గుండు అశోక్, కొండ మల్లేష్, నవీన్ పులిజాల, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, పవన్ సింగ్, బాబ ఘోరీ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పలు గృహప్రవేశ శుభకార్యలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




**షాద్నగర్ ప్రతినిధి జూన్ 8 నగర నిజం నందిగామ మండలంలోని చేగురులో పబ్బే శేఖర్ మరియు ఈదులపల్లి లోని జిన్నుకుంట్ల శివకుమార్ గౌడ్ ల నూతన గ్రహాప్రవేశ శుభకార్యలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ విట్టల్,పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ లు బండ కుమార్,గోవింద్ అశోక్, పాట్వరి శ్రవణ్,రాజు, బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,కొమ్ము వెంకటయ్య,సురేష్ గౌడ్,సమూలయ్య,శ్రీశైలం,శ్రీహరి, పాండు, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE